
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(5), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


# <u>సామజిక చైతన్యం లో అభ్యుదయ రచనల పాత్ర</u>


**డా. పి. నీరజ**

సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, సికింద్రాబాద్


"అభ్యుదయ రచన సమకాలీనమైన జీవిత పరిస్థితులకు ,రాజకీయ వాతావరణానికి, ఆర్థిక సమస్యలకు ,సమాజ సంఘర్షణలకు, నైతిక సందర్భాలకు, ఐహికాముష్మిక సిద్ధాంతాలకు, వైజ్ఞానిక విశేషాలకు,అనుగుణ్యంగా అనుకూలంగా తగినట్టు అవసరమైన మార్పులతో విరసిల్ల వలెను ".

\- పి.వి.రాజమన్నారు

This art (proletraian art) has a simplicity and openness of theme which goes with a certain crudity and clumsiness in handling the technique; rather like a proletarian occupaying for the first time a role in administration which hither to has been peculiarly tahe prerogative of the bourgeois ". - Kristopher Caldwell

తెలుగు సాహిత్యంలో సామజిక చైతన్యం కలిగించిన రచనలే అభ్యుదయ రచనలు. ఈ రచనలు 1930 నుండి తెలుగు సాహిత్యం లో వెలువడినవి. జటిలం, వైవిధ్యం, వైరుధ్యాల తో కూడిన పరిణామ క్రమం ఈ రచన లలో మనకు కనిపిస్తుంది. ప్రకృతి సహజ చింతనల పరిణామాన్ని సూచించే అతి సార్వత్రిక సూత్రాలను గుర్తించి, వస్తువులను, పరిణామా లను అన్ని దృక్పథా ల నుండి, వాటి వైవిధ్యాల నుండి అలోచించి ఇటువంటి రచనలు వెలువడినాయి.

మార్క్సిస్ట్ సిద్ధాంతం ప్రకారం సమాజం లో దోపిడీ చేసే వర్గం, దోపిడీ చేయబడే వర్గం అని రెండు రకాలు ఉన్నాయి. ఇక్కడ దోపిడీ అంటే శ్రమ దోపిడీ. ఇటువంటి శ్రమ దోపిడీ కి గురి అయ్యే శ్రామికులు తిరగుబాటు చేస్తేనే వర్గరహిత సమాజం ఏర్పడుతుంది.

అనాదిగా వున్న చరిత్ర ను చూసి నట్లయితే, రాజ్యాలు మరియు రాజులు, భూస్వాములు మరియు మతాధిపతులు, ఉన్నత వర్గాల వారు, వారి జీవన విధానాలు, వర్ణనలు,విజయాలు మాత్రమే ఎక్కువగా కనిపిస్తాయి. కానీ ఏ కాలంలోని చరిత్రలో కూడా ఈ రాజ్యాలను నిర్మించడానికి కారకులైన కూలీల గురించి, ఈ రాజులు నిలకడగా పాలించడానికి అవసరమైన సైనికులు గురించి, భూస్వాముల ఎదుగుదల కు తోడ్పడిన రైతు ల గురించి, సామాన్య ప్రజలు, వారి జీవన రీతులను, బడుగు వర్గాలను, వారి కష్టాలను గుర్తించి, వివరించడం ఏ కాలంలో ని చరిత్ర లో కూడా కనిపించదు.

అలాగే సాహిత్యం లో కూడా కవులు ప్రకృతి గురించి, స్త్రీ ల అందచందాల గురించి వర్ణించారు, ఉన్నత వర్గాల వారి గురించి వివరించారు గాని, కష్టజీవుల బాధలను గురించి వారిని అర్థం చేసుకుని, వారు బాగుపడటం గురించి గానీ రచనలు చేసిన వారు చాలా అరుదు.

విద్య ప్రజలను చైతన్యవంతులను చేస్తుంది. జాగృత పరుస్తుంది. కాబట్టి విద్యనభ్యసించే విద్యార్థులకు సాహిత్యంలో సామాజిక చైతన్యాన్ని కలిగించే రచనలు


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(5), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

నేర్పడం ఎంతో అవసరం. తద్వారా సమాజంలో ఏ విధంగా మార్పు తీసుకురావచ్చునో విద్యార్థులు అవగాహన చేసుకోగలుగుతారు.

ప్రజాస్వామ్య ప్రభుత్వాలలో రాజులు, రాజ్యాంగాలు కాక మత వివక్ష,వర్ణ వివక్ష, కుల వివక్ష లేని సర్వమానవ సమానత్వానికి పునాదులు పడినప్పుడే జనజీవనం సజావుగా

జరుగుతుంది. ఇటువంటి జన చైతన్యానికి కావలసిన సాహిత్యం అభ్యుదయ రచనల ద్వారా వెలువడింది.

అభ్యుదయ రచనలు చేసిన వారిలో శ్రీశ్రీ, ఉమామహేశ్వరరావు, నారాయణబాబు, ముద్దుకృష్ణ, పురిపండా అప్పలస్వామి, అనిశెట్టి సుబ్బారావు, కె.వి.రమణారెడ్డి,కాళోజీ నారాయణరావు, దాశరథి కృష్ణమాచార్య, బాలగంగాధర్ తిలక్, అజంతా, బైరాగి సి.నారాయణరెడ్డి, సోమసుందర్ మొదలైనవారు ముఖ్యులు. వీరి రచనలలో వర్గ సంఘర్షణ, వీరగాథ కథనం, విప్లవ ప్రబోధం,యుద్ధ విముఖత మొదలైన అంశాలు ఉండి సమాజాన్ని చైతన్య పరుస్తుంది.

ఉదాహరణకు మహాప్రస్థానంలో శ్రీ శ్రీ గారి ఒక కవితా ఖండిక చూసినట్లయితే దానిలో

కర్షకుల శ్రమ శక్తి విలువ కట్టలేమని వారు పడే కష్టాన్ని గురించి చెప్తూ వారిని కూడా

సమాజంలో గుర్తించాలని చెప్పకనే చెప్పడం జరిగింది.

పొలాలనన్నీ హలాల దున్నీ
ఇలాతలంలో హేమం పిండగ
జగాని కంతా సౌఖ్యం నిండుగా
విరామమెరుగక పరిశ్రమించే
బలం ధరిత్రికి బలి కావించే
కర్షక వీరుల కాయం నిండా
కాలువ కట్టే ఘర్మజలానికి
ఘర్మజలానికి ధర్మ జలానికి
ధర్మ జలానికి ఖరీదు లేదోయ్.

అదే విధంగా,
నిజాం పరిపాలనలో జైలుకు వెళ్లిన దాశరధి, బొగ్గుతో గోడవలపై రాసిన పద్యం అగ్ని కురిపిస్తుంది. నిజాం సంస్థానంలో అంతం లేని దుశ్చర్యలను చూసి
"ఓ నిజాము పిశాచమా! కానరా డు
నిన్ను బోలిన రాజు మాకెన్నడును ,
తీగలను తెంపి అగ్నిలో దింపినావు,
నా తెలంగాణ కోటి రతనాల వీణా."
"రైతుదే తెలంగాణము రైతుదే ముసలినక్కకు రాచరికం దక్కునే"
నిజాం నిరంకుశ పాలనలో ప్రజల బాధ హృదయ విదారకమైనది. ప్రభుత్వ అరాచకాలను చూసి
"అది తెలంగాణాలోన దావాగ్ని లేచి
చుట్టుముట్టిన భయద సంక్షోభవేళ" అంటూ దాశరధి కలం నుంచి అగ్ని ధార కవిత ఆవిర్భవించింది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(5), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ప్రజాకవి కాళోజీ నారాయణరావు
“అన్యాయాన్ని ఎదురిస్తే నా గొడవకు సంతృప్తి
అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి
అన్యాయాన్ని ఎదురించినవాడే నాకారాధ్యుండు"

అభ్యుదయ రచనల్లో చెప్పుకోదగిన రచనలు మహాప్రస్థానం, అగ్నిధార, అగ్నివీణ, వజ్రాయుధం,జలపాతం మొదలైనవి. 1960లో వచ్చిన దిగంబర కవిత్వం, 1970 లో వచ్చిన విప్లవ కవిత్వం, 1980లో వచ్చిన స్త్రీవాద కవిత్వం,1990లో వచ్చిన దళితవాద కవిత్వాలకు ఈ అభ్యుదయ కవిత్వమే పునాది. సాహిత్యం ప్రజలను ఎంతగానో ప్రభావితం చేస్తుంది. సామాజిక ప్రగతిలో రచయితల పాత్ర ఎంతో ఉంది. కావున సామాజిక పరిస్థితులకు తగినట్లు వంటి రచనలు రావడం, మరియు నేటి విద్యా విధానంలో అటువంటి సామాజిక చైతన్యాన్ని కలిగించే అంశాలను పాఠ్యాంశాలుగా ప్రవేశపెట్టాల్సిన అవశ్యకత ఉన్నది.

### ఉపయుక్త గ్రంథ సూచి

1. కృష్ణారావు, వైదుల.1986. తెలుగు సాహిత్య చరిత్ర హైదరాబాద్: తెలుగు అకాడమి.

2. నారాయణ రెడ్డి,సి. 1967. ఆధునికాంధ్ర కవిత్వము సంప్రదాయములు- ప్రయోగాలు. సికింద్రాబాద్ :శివాజీ ప్రెస్.

3. నాగయ్య, జి.1968. తెలుగు సాహిత్య సమీక్ష మొదటి సంపుటి (1500 వరకు ),తిరుపతి : నవ్య పరిశోధన ప్రచురణ.

4. రామకృష్ణ, మిరియాల. 1981. శ్రీశ్రీ కవితా వైభవం,హైదరాబాద్: పద్మావతి ప్రింటర్స్.

5. లక్ష్మీరంజనం,ఖండవల్లి. 1976. ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహం. హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ.